# ఎంబీబీఎస్‌తో ప్రభుత్వ ఉద్యోగాలు

ఎంబీబీఎస్ చేసిన అభ్యర్థులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో మరిన్ని ప్రభుత్వ ఉద్యోగాలు అందుబాటులోకి వస్తున్నాయి. ప్రభుత్వ ఆసుపత్రులు, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖల్లో వేల సంఖ్యలో వైద్యుల ఖాళీలు ఏర్పడుతున్నాయి. వీటిని భర్తీ చేయడానికి ఆయా శాఖలు నోటిఫికేషన్‌లు విడుదల చేశాయి.

రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన ప్రజారోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ 989 సివిల్ అసిస్టెంట్ సర్జన్లు, 24 డెంటల్ అసిస్టెంట్ సర్జన్ల నియమకానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇవన్నీ రెగ్యులర్ ఉద్యోగాలు. ఎంపికైన అభ్యర్థులను ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ పరిధిలోని సంస్థల్లో నియమిస్తారు. ప్రకటించిన ఖాళీలతోపాటు, ఈ ఉద్యోగాలకు దరఖాస్తు ప్రక్రియ నేటి నుంచి మొదలవుతుంది. ఎంబీబీఎస్ చేసిన అభ్యర్థులు అర్హులు. పీజీ డిగ్రీ / డిప్లొమా ఇన్ పబ్లిక్ హెల్త్/ ఎపిడెమియోలజీ/ డీఎల్ఓ/ డీటీసీడీ/ డెర్మటాలజీ/ ఎస్‌పీఎం ఉన్న అభ్యర్థులు కూడా దరఖాస్తు చేయవచ్చు పూర్తిచేసిన దరఖాస్తు స్వీకరణకు చివరితేదీ 3 ఆగస్టు 2010.

వీటితోపాటు ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ (ఏపీవీవీపీ) మరో 580 సివిల్ అసిస్టెంట్ సర్జన్ల (స్పెషలిస్ట్స్) నియామకం చేపట్టింది. జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, పీడియాట్రిక్స్, క్లినికల్ పాథాలజీ, ఎనస్తీషియా స్పెషలైజేషన్‌లలో ఎక్కువగా ఖాళీలున్నాయి. ఈ నియామకాలకు కూడా ఎంబీబీఎస్ ప్రధాన అర్హత. ఎంబీబీఎస్ తర్వాత పీజీ లేదా సంబంధిత స్పెషలైజేషన్‌లో పీజీ డిప్లొమా చేసుండాలి. చివరితేదీ 1 ఆగస్టు 2010.

14-06-2010 Eenadu